

దేవరకద్ర సభలో పాల్గొన్న సీఎం కేసీఆర్, మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల, వేదికపై మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రులు నాగం, చంద్రశేఖర్



గద్వాల సభలో పాల్గొన్న సీఎం కేసీఆర్, మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల, వేదికపై మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ రాములు, ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధి మంద జగన్నాథం



మక్తల్ సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, వేదికపై ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి



# గులాబీ ప్రభంజనం

- ఉమ్మడి పాలమూరు జిల్లాలో సీఎం టూర్ సక్సెస్
- దేవరకద్ర, గద్వాల, మక్తల్, నారాయణపేటలో ప్రగతి ప్రదాత కేసీఆర్‌కు ప్రజా ఆశీర్వాదం
- జన జాతరను తలపించిన నాలుగు సభలు
- అంచనాలకు మించిన జనం రాకతో సందడి
- అధినేత ప్రసంగం కోసం నాలుగున్నర గంటలైనా కదలని జనం
- హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు
- సభ సక్సెస్‌తో ప్రతి పక్షాల గుండెల్లో గుబులు
- పార్టీశ్రేణుల్లో రెట్టింపు నూతనోత్సాహం

ఎక్కడ చూసినా గులాబీ ప్రభంజనమే.. అభిమానం ఉవ్వెత్తున ఎగిసింది.. జన ప్రవాహం కదిలింది.. వేలాదిగా జనం, బీఆర్‌ఎస్ శ్రేణులు కదలగా.. జన సునామీని తలపించింది.. అభిమాన నేత, ప్రగతి ప్రదాతను కేసీఆర్‌ను చూసేందుకు ఉప్పెనలా కదిలివచ్చారు. గులాబీ జెండాలు చేతబట్టి, మెడలో కండువాలతో జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. బ్యాండ్ మేళాల మధ్య ర్యాలీలు, డ్యాన్స్‌లతో సందడి చేశారు. బైక్ ర్యాలీలు, పాదయాత్రలతో చిన్నా, పెద్ద తేడా లేకుండా దారులన్నీ దేవరకద్ర, గద్వాల, మక్తల్, నారాయణపేట సభల వైపే సాగాయి. నాలుగు చోట్ల సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలు జాన జాతరను తలపించాయి. సభా ప్రాంగణాలు కిక్కిరిసిపోవడంతో చెట్లు, పుట్టలు, మిద్దెలు సైతం సరిపోలేదు. ప్రమాదాన్ని సైతం లెక్క చేయకుండా ఆతృతతో ప్రజలు ఎగబాకారు. ఆలస్యమైనా తమ అభిమాన నేత కేసీఆర్ రాక కోసం ఎదురుచూశారు. అభివృద్ధిని వివరిస్తూ.. ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తుండగా జనం జేజేలు పలికారు.

- నెట్‌వర్క్ మహబూబ్‌నగర్, నవంబర్ 6

**మళ్లీ మన గవర్నమెంటే వస్తుంది.. మీ కోర్కెలు తీర్చే బాధ్యత మాదే: సీఎం కేసీఆర్**





నారాయణపేట సభలో సీఎం కేసీఆర్, వేదికపై ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ తదితరులు



సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిట్టెం పేర్లతో అభిమాని



దేవరకద్రలో పాట పాడుతున్న మధుప్రియ

నారాయణపేటలో పాటలకు నృత్యాలు చేస్తున్న ప్రజలు



మక్తల్‌లో తప్పెట్లు కొడుతున్న మహిళలు



నారాయణపేట సభలో ఈలలు వేస్తున్న గిరిజన మహిళలు





సీఎం రాక కోసం వేచి చూస్తున్న వృద్ధుడు



మూడు చక్రాల బండిపై సీఎం సభకు వస్తున్న దివ్యాంగుడు




దేవరకద్ర సభలో అభిమానులతో పాటు నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే ఆల సతీమణి మంజుల



గద్వాల సభలో నృత్యాలు చేస్తున్న మహిళలు



మక్తల్‌లో సీఎం కేసీఆర్ వస్తుండగా అభివాదం చేస్తున్న జనం



గద్వాల సభలో నృత్యాలు చేస్తున్న నాయకులు





దేవరకద్రలో జై కేసీఆర్ అంటూ నినదిస్తున్న మహిళలు



మక్తల్ సీఎం కేసీఆర్ సభకు భారీగా హాజరైన జనం



దేవరకద్ర సభకు హాజరైన జనం



నారాయణపేట సభకు భారీగా హాజరైన జనం